సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 19 | డిసెంబర్ | 2024 | పేజీలు : 17



## నిజాయితీగా పని చేసి ప్రజల మన్ననలను పొందాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో



# అడవులలో పులి సంచారం

పులిపై అటవీశాఖ అధికారుల ప్రత్యేక నిఘా

సరిహద్దు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న అటవీ శాఖ సిబ్బంది

తాడ్వాయి డిసెంబర్ 17మేజర్ న్యూస్ సూర్య: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా సరిహద్దు ప్రాంతాల అడవులలో గత నాలుగు రోజుల నుంచి పులి సంచరిస్తుందని అటవిశాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. అడవిలోకి వెళ్లే పశువు కాపర్లను అటవీ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. మంగళవారం మళ్లీ ములుగు జిల్లా తాడ్వాయి అడవు ల్లోకి ప్రవేశించింది. పెద్ద పులి ములుగు తాడ్వాయిలో సంచరిస్తున్నట్లు రేంజ్ ఆఫీసర్ కోట సత్తయ్య అటవీశాఖ అధికారులు గుర్తించారు. రెండు రోజుల క్రితం భద్రాద్రి జిల్లా వైపు వెళ్లి మళ్లీ ములుగు జిల్లా అడవుల్లోకి పెద్దపులి సంచరిస్తుందని అధికారులు తెలిపారు. పెద్ద పులి గమనాన్ని ఎప్పటి కప్పుడు అటవీ శాఖ సిబ్బంది పరిశీలిస్తున్నారు. పెద్దపులి వల్ల ఎవరికి ఎటువంటి ఆపద రాకూ డదని గ్రామస్తులను అటవీ శాఖ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. పెద్దపులి అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి, ఇటు ములుగు జిల్లాలోకి తిరుగు తున్న పరిస్థితి ఉందని తెలిపారు.గత మూడేళ్ల క్రితం కరకగూడెం, మిగతా 2లో..

## దూప దీప నైవేద్య అర్చకులకు 25 వేల వేతనం అందించాలి

తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నె సాంబయ్య

ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రమణా



2 లో



7 లో

## జస్టిస్ షమీమ్ అక్తర్‌కు ఘన స్వాగతం

## రోడ్డు పనులు అడ్డుకున్న కృష్ణా కాలనీ ప్రజలు

డ్రైనేజీ నిర్మాణంలో తేడాలు ఉన్నాయని ఆరోపణ



2 లో

# అడవులలో పులి సంచారం

మొదటి పేజీ తరువాయి..

ఆళ్లపల్లి, రేగళ్ల అటవీ ప్రాంతాల్లో పర్యటించిందని అన్నారు. అప్పట్లో ఒక ఆవుని కూడా పులి చంపి తినేసింది. ఆ తర్వాత నుంచి పులి ఆనవాళ్లు కనిపించకుండా పోయాయని పేర్కొన్నారు. మళ్ళీ తిరిగి పులి ఆన వాళ్లు కనిపిస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల, ఆళ్లపల్లి మండ లాల్లో గత మూడు రోజుల నుండి పులి కలకలం ప్రజ లను భయాందోళనలకు గురి చేసింది. గుండాలకు సరిహద్దు అడవులైన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో పులి సంచరించినట్లు అధికారులు గుర్తించారు. అక్కడి నుండి గుండాల ఆళ్లపల్లి ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందని, అడవు ల సమీపంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ప్రజల్లో భయాం దోళన నెలకొన్నాయి. పులి ఎప్పుడొచ్చి తమను ఏ ప్రమాదానికి గురి చేస్తుందో నని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత 2020 సంవత్సరంలో ఆళ్లపల్లి మండలం మార్కోడు అడవుల్లో పులి సంచరించి ఓ రైతును, ఎద్దును చంపివేసిన విషయం తెలిసిందే. అలాంటి పరిస్థితి  రాకుండా శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## ధూప దీప నైవేద్య అర్చకులకు 25 వేల వేతనం అందించాలి

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య:ధూప దీప నైవేద్య అర్చకులకు  ప్రభుత్వం ప్రతినెల 25 వేల వేతనం అందించాలని  ధూప దీప నైవేద్యం అర్చక సంఘం తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నె సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ చార్యులు అన్నారు. ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ  పంచాయతీరాజ్ శాఖ మంత్రి  ధనసరి అనసూయ  (సీతక్క)కు  వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అర్చక వెల్ఫేర్ ఫండ్ సదుపాయాలను ధూప దీప నైవేద్య అర్చకులకు కూడా వర్తింపచేయాలని, ధూప దీప నైవేద్య అర్చకులకు ఆరోగ్య భద్రత కు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, తెలంగాణలోని అన్ని జిల్లాలలో అర్చకులకు అర్చన భవనం ఏర్పాటు చేయాలన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అర్చకులకు రాజకీయ వేధింపుల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్ర దేవాలయాలలో ధూప దీప నైవేద్య అర్చకుల కుటుంబాలకు  ఉచిత శీఘ్ర  దర్శన భాగ్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నంది శివకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు అడ్డుకున్న కృష్ణా కాలనీ ప్రజలు

### డ్రైనేజీ నిర్మాణంలో తేడాలు ఉన్నాయని ఆరోపణ



ములుగు రూరల్, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య)  : ములుగు జిల్లా కేంద్రంలోని బండారు పల్లి రోడ్డులో  కిలోమీటర్ మేర ఫోర్ లైన్ కోసం రూ.6కోట్ల 30 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్న మిషయం తెలిసిందే. నూతనంగా చేపట్టిన విస్తరణ పనులను కృష్ణా కాలనీ వాసులు బుధవారం అడ్డుకున్నారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ఒక వైపు 40 ఫీట్లు, మరో వైపు తక్కువ కొలతలతో విస్తరణ చేపడుతున్నారని పేర్కొన్నారు. నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పనుల్లో నిబంధనలు పాటించడం లేదన్నారు. 3ఫీట్లు వెడల్పు తో చేపట్టిన సైడు కాలువలను కృష్ణకాలని రెండు రోడ్ల వెంట ఉన్న ఒక ఫీటు కాలువలకు కలపడం ఎంటని ప్రశ్నించారు. ఈ విధానంతో భవిష్యత్తులో భారీ వర్షాలు వస్తే కాలనీలు నీట మునిగిపోతాయని అవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సైడ్ డ్రైనేజ్ వాటర్ ను ఎన్ హెచ్ హైవే లైన్ కు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పనులు అడ్డుకున్న వారిలో కాలనీ వాసులు సుధాకర్, మోహన్, నవీన్, రాజిరెడ్డి, సంపత్ రావు, వేల్పూరి సత్యనారాయణ, కృష్ణ, కుమార్, మెకానిక్ రాజు, శ్రీరామ్ రవి, రాజ్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట విద్యార్థుల గుర్తింపునకు ప్రత్యేక సర్వే

**ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదు**

**6- 14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలి**

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి**

**విద్యార్థులను బడికి పంపడం ప్రతి ఒక్కరి బాధ్యత**



హనుమకొండ  ప్రతినిధి డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య:  6–14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని, పాఠశాలలో నమోదై బడికి రాకుండా ఉండే విద్యార్థులను కూడా గుర్తించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో బుధవారం జిల్లా విద్యాశాఖ , కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్ వెల్ఫేర్ శాఖ , పోలీసు శాఖలతో జరిపిన  ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా ( ఓ ఎస్ సి ) విద్యార్థులుగా గుర్తించాలని ఆమె తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని,  విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే నిర్వహిస్తారని , డిసెంబర్ నెలలో మరియు జనవరి నెలలో నిర్వహించాల్సి ఉన్నందున సర్వే చేయవలసినటువంటి విద్యాశాఖకు సంబంధించిన ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సనల్ సంబంధిత ఆవాసములో ఉండే తల్లితండ్రులను, అంగన్వాడీ టీచర్లను, రిటైర్డ్ ఉద్యోగులను, యువజన సంఘాలను, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ సచివాలయ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి తెలిపారు. సర్వే జరుగు విధానాలను, సర్వే  జరుగుటకు అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశంలో ఇతర అధికారులకు వివరించారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పని ఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు . కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి , గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పోలీసు కమిషనరేట్ నుండి పి.వెంకన్న, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



# నిజాయితీగా పని చేసి ప్రజల మన్ననలను పొందాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్18,మేజర్ న్యూస్(సూర్య):నిజాయితీగా పని చేసి ప్రజల మన్ననలను పొందాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ ఏసిపి కార్యాలవయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా ఏసిపి కార్యాలయానికి  చేరుకున్న పోలీస్ కమి షనర్కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలాయనికి  సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి భీమ్ శర్మను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగులో వున్న ఎస్టీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు  అధికారులు చొరవ చూపించాలన్నారు. నేరాల కట్టడ కొరకు అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలన్నారు. చట్టాలను అతిక్రమించే  చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవసరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో  స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు.   ఈ తనిఖీలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ , ఎ.ఎస్పీ మన్నన్ భట్,ఏసిపి భీంశర్మ ,స్టేషన్ ఘన్పూర్ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ జి. వేణు, రఘునాథ్ పల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,, ఎస్.ఐ లు వినయ్ కుమార్, రమేష్, నవీన్ కుమార్, నరేష్, శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ నిర్వహణకు

# రూ.50వేల విరాళం



గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో ఈనెల 22న అయ్యప్ప స్వాములు నిర్వహించనున్న మహా పడిపూజ నిర్వహణ ఖర్చులకు గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి గీత – లక్ష్మీనారాయణ దంపతులు రూ.50,116 విరాళం అందజేసినట్లు స్వాములు తెలిపారు.ఈకార్యక్రమంలో గీసుగొండ గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్షాదారులు పోగాకు కుమారస్వామి, రామగొని సుధీర్,యాదగిరి లక్ష్మణ్ గురుస్వామి, నర్సెట్టి శ్రీనివాస్,కత్తి కన్నయ్య,వీరగొని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం, జయశంకర్ భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె బుధవారంతో 9వ రోజుకు చేరుకుంది. కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ఉద్యోగులందరూ ర్యాలీ తీసి బతుకమ్మ ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు. పి.ఆర్.టి.యు. టి.ఎస్., సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు , ఎం.ఈ.ఓ. దేవనాయక్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమ్మె నాయకులు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక శిలా పార్కు వేదికగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహించిన ధర్నా కార్యక్రమం లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగుల ను అందరిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు వెంటనే పే స్కేల్ వర్తింపచేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె రాజయ్య , జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, మరియు జిల్లా బాధ్యులు మహేందర్ సుదర్శన్ ,చంద్రకళ, తిరుపతి, నరేష్, కనకలక్ష్మీ, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో హమాలిలు



చిట్యాల, డిసెంబర్ 18 మేజర్ న్యూస్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమం వెళుతున్న సివిల్ సప్లాయి హమాలీ కార్మికులను ముందస్తుగా పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈ సందర్భంగా హమాలి యూనియన్ సంఘం అధ్యక్షులు ఆరెపల్లి సురేష్, సమ్మయ్య లు మాట్లాడుతూ హైదరాబాదు లోని సివిల్ సప్లాయి కార్యాలయం ముట్టడిలో భాగంగా కార్యక్రమాన్ని విజయవంతం జరగకూడదని ఈ ప్రభుత్వం ముందస్తు అదుపులో తీసుకోవడం సిగ్గు మాలిన చర్య అని పేర్కొన్నారు. బకాయిలను చెల్లించకుండా కాల యాపన చేస్తున్న క్రమంలో కార్మికులలో పెరిగిన అసహనం వలన సివిల్ సప్లాయి కార్పోరేషన్ ప్రధాన కార్యాలయం ముట్టడించాలని నిర్ణయించడం జరిగింది. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకుంటే దశల వారీగా పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి కుమారస్వామి, ఆరెపల్లి సమ్మయ్య, కట్కూరి శ్రీనివాస్, బండారి మధుకర్, గుర్రం నర్సయ్య, మొలుగురి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. హమాలి కార్మికులను సొంత పూచిక తపై సాయంత్రం వదిలిపెట్టినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## చారిత్రక కట్టడాలపై కోట గుళ్ళ లో

# విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర

### చిన్నారులకు కాకతీయుల చరిత్రను వివరించిన ఉపాధ్యాయులు

గణపురం రూరల్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను మండలంలోని చెల్పూర్ ఎంజీఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు చారిత్రక కట్టడాలపై విజ్ఞాన విహారయాత్ర లో భాగంగా బుధవారం సందర్శించారు.





ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు మొదట ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయాన్ని సందర్శించి అనంతరం కోటగుళ్ళకు చేరుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వారికి కాకతీయుల చరిత్రను వాటి విశిష్టతను శిల్ప సంపద ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వారి వెంట పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిప్యూటీ లేబర్ కమీషనర్‌ను కలిసిన బిఎన్అర్ కెఎస్ జిల్లా అధ్యక్షుడు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్18 మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఎన్అర్ కేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్. హనుమకొండ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ గా వినీత బదిలీ పై నూతనంగా జిల్లాకు లేబర్ ఆఫిస్ కు వచ్చిన సందర్భంగా బుధవారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారి తో జిల్లా లో జరుగుతున్న కార్మిక సమస్యల పైన డిప్యూటి కమీషనర్ తో చర్చించారు. అలాగే కార్మికుల ఇన్స్ రెన్ క్లైమ్ లు,నూతన కార్డ్ తీసుకోవడానికి కార్మికులకు మీ సేవ లో తలెత్తుతున్న సమస్యల పై డిప్యూటీ కమీషనర్ కు వివరించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



గణపురం డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రానికి చెందిన బత్తుల మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో స్థానిక కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మైనార్టీ జిల్లా నాయకులు మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా టౌన్ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్ మైనార్టీ మండల నాయకులు జానీ సీనియర్ నాయకులు రఘుపతి గౌడ్ మాజీ వార్డ్ సభ్యురాలు వేముల సుగుణ ఇరికి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

### డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు - ఎం.డి జానీ



గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు,డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.డి జానీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఇందిరమ్మ రాజ్యం – ఇంటింటి సౌభాగ్యం అనే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్(సాల్మన్ )ఆదేశాల మేరకు బుదవారం డివిజన్ పరిధిలోని జాన్ పాక,ఆదర్శనగర్ లో ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు.వార్డ్ ఆఫీసర్ కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్,పసునూరి శ్రవణ్ కుమార్,పోచన శ్రీలత శ్రీనివాస్,ఆకారపు రమ రవీందర్,డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు ఎండీ జానీ,వడ్డే కోటేశ్వర్,తాటికాయ కృష్ణంరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల యాదగిరి,ఉప అధ్యక్షులు సలీమ్, షేక్ దస్తగిరి, స్తంభంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కమలాకర్,వసంతాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సింగరపు రాజేష్,మనుపటి రవి, పెండియాల కుమార స్వామి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మహాదేవపూర్ డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవ పూర్ మండలంలో గంజి గంగమ్మ ఇంటి నమోదు ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుని వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేలో ఏ ఒక్కరూ మిస్ కావొద్దని సూచించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో 2500 మంది లబ్ధిదారులను సర్వే చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, ఎంపీవోలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి క్రీడా కప్ పోటీల ఏర్పాట్ల పరిశీలన



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య ):ముఖ్యమంత్రి క్రీడా కప్ పోటీల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. గురువారం నుండి 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న జిల్లా స్థాయి ముఖ్యమంత్రి క్రీడా కప్ పోటీల జరగనున్నాయి.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డి ఇ ఉపేందర్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు మెను ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

గూడూరు డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు బుధవారం రోజున మండలంలోని, బొద్దుగొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వేను, అయోధ్యపురం, దామరవంచ ,గూడూరు లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఆశ్రమ హై స్కూల్, టీటీడబ్ల్యూ ఆర్ఎస్జెసి లలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి, పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం సిబ్బంది సర్వే నిర్వహించాలని, పక్క సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా వేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించి ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాగస్వాములను చేస్తూ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సర్వే చేయాలని సూచించారు అనంతరం మండలంలో దామరవంచలో గిరిజన కార్పొరేషన్, అయోధ్య పురం, ఐకెపి ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు, అనంతరం ఆయన



మాట్లాడుతూకొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల నిర్వహించాలని అన్నారు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు,ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఆశ్రమ హై స్కూల్, టీటీడబ్ల్యూ ఆర్ఎస్జెసి లలో మధ్యాహ్న భోజనం తనిఖీ, పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ షెడ్యూల్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, వసతి గృహంలో పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేపించాలని స్టడీ రూమ్, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, విద్యార్థినీ ,విద్యార్థుల యొక్క మానసిక, విద్య ,వైద్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా ప్రణాళిక ప్రకారం విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ముక్తి వనం పార్కు అభివృద్ధికి చర్యలు

### రాబోయే రోజుల్లో పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి (కాళేశ్వరం) డిసెంబర్ 18 మేజర్ న్యూస్: కాళేశ్వరం ముక్తి వనం పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కాళేశ్వరంలోని ముక్తివనం పార్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు మరింత అందుబా టులోకి తీసుకురావాలని అటవీశాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు.





ఈ సందర్భంగా సిరంచ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులను ముక్తి వనం పార్క్ పై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముక్తి వనం పార్కు అభివృద్ధి చేయడం వల్ల పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కాళేశ్వర దేవస్థానానికి అతి సమీపంలో ఉన్నందున పార్కు అభివృద్ధి వల్ల ఈ ప్రాంతం ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు, పాఠశాలలో జరుగుతున్న

# అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

**-మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు నిత్యం తనిఖీలు నిర్వహించాలి**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య ):జిల్లాలోని వసతి గృహాలు పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలనీ, మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలు పాఠశాలలు తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారుల కు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అన్ని వసతి గృహాల సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సంబంధిత అధికారులతో కలిసి పాఠశాలలు ,వసతి గృహాల అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలలో పాఠశాలలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, చిన్న చిన్న మైనర్ రిపేర్, డ్రైనేజ్ సిస్టం, త్రాగునీరు ఆర్వో ప్లాంట్స్, విద్యుత్ సౌకర్యాలు, డోర్స్, విండోస్ రిపేర్లు, అంతర్గత పనులు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.డైట్ మెనూ చాట్ ప్రకారం రుచికరమైన ఆహారం షెడ్యూల్ ప్రకారం పిల్లలకు అందించాలని, సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, పిల్లలకు మానసిక నైపుణ్యత మీద అవగాహన కల్పించాలని, ప్రతి విద్యా సంస్థలో సైకాలజిస్ట్ చే క్లాసులు నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాలలో సానిటేషన్ బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ,మున్సిపల్ సిబ్బంది తీసుకోవాలని సూచించారు.రాత్రి సమయాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని డోర్స్ కి మెష్ సమకూర్చాలని, డైనింగ్ హాల్ లో పరిశుభ్రత పాటించాలని, వంటసిద్ధం చేసే సిబ్బంది నిత్యం పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పిల్లలకు అందించే రుచికరమైన భోజనం, విద్య, ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ వెల్ఫేర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, మోడల్ స్కూల్స్, అన్ని విద్యాసంస్థలు ప్రతినిత్యం విద్యార్థులను గమనిస్తూ పాఠశాలలోని ఏవైనా పెండింగుపనులు ఉంటే సంబంధిత సిబ్బందికి తెలియపరచి పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు,డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ మరియన్న, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రమ్, డిటిడబ్ల్యుఓ సైద నాయక్, డిఎఓ విజయనిర్మల, ఆర్ అండ్ బి ఈఈ భిమ్లా నాయక్, డి.ఈ అరుణ్ కుమార్, సిపిఓ సుబ్బారావు, డిపిఓ హరిప్రసాద్, డిఎఫ్ఓ వీరన్న, డిసిఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిసిఓ లు, ఆర్సిఓలు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం అవసరం




**ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి**

**జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సమావేశం**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్18 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం,సహకారం అవసరమని ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు.రుణ లక్ష్యాలు బ్యాంకర్లు పూర్తి చేయాలని కోరారు.బుధవారం జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లాస్థాయి డీసీసీ,సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు,రుణాల మంజూరు,గత త్రైమాసికంలో సాధించిన ప్రగతిపై బ్యాంకులు,ప్రభుత్వ శాఖల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలకు గాను 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 1231 కోట్ల రూపాయలు అందించారని వివరించారు.వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా,సెప్టెంబర్ వరకు రూ.2136 కోట్లు అందించినట్టు తెలిపారు.భారీ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను,రూ.765 కోట్లు,ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను,రూ. 3008 కోట్లు అందించినట్టు తెలిపారు.స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను,రూ. 492 కోట్లు అందించినట్టు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2024 వరకు 9536 మంది లబ్ధిదారులకు 100 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు.పీఎం ఈజిపి,పీఎం ఎఫ్ ఎం ఈ, స్టాండ్ అప్ ఇండియా, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, విద్య రుణాల లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి,డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు డి ఆర్ హెచ్ మహేష్,ఆర్బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ అధికారి , పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ,జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**టస్సార్ వస్త్రాల మార్కెటింగ్ కొరకు**

# స్టాల్ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



మహాదేవపూర్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం స్టాల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రం లోని టస్సార్ కాలనీ పట్టు వస్త్రాలు నేస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్ను ఏర్పాటు చేపించినట్లు తెలి పారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవస రమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్ర యాలకు ఆవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్లు నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి వీరలక్ష్మి స్వీట్స్ అండ్ హాట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాదించాలని సూచించారు.అనంతరం మహాదేవ పూర్ కూడలి వద్ద నున్న దసలి పట్టు గుళ్లు నిల్వ ప్రాంతాన్ని పరిశీలించి పట్టు గుళ్లను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవ రావు, డిఆర్డిఓ నరేష్, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ



పరకాల, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ వాస్తవ్యులు దగ్గు విజేందర్ రావు తల్లి దగ్గు లక్ష్మీ సోమవారం మృతి చెందగా బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వెంట పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు,కో ఆప్షన్లు, పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# దరఖాస్తు దారుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి



బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేయండి

నర్సరీ ఆకస్మిక తనిఖీ

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ అర్బన్, నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: దరఖాసుదారుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బుధవారం, జిల్లాలోని వెంకిర్యాల గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ లు



చేస్తున్న సర్వే తీరును క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో ఎటువంటి అలసత్వం వహించరాదని, దరఖాస్తుదారుల వివరాలను పక్కగా నమోదు చేయాలనీ, తప్పులకు తావులేకుండా పక్కాగా వివరాలను నమోదు చేయాలని సర్వేయర్ లకు సూచించారు. అనంతరం అదే గ్రామ పంచాయతీలో గల నర్సరీ ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తనాలను బ్యాగ్ లలో నింపే ప్రక్రియను పరిశీలించి, నర్సరీ నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక బతుకమ్మ కుంటను సందర్శించి పరిశీలించారు. బతుకమ్మ కుంట అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను గుర్తించి, ప్రతిపాదనల నివేదికను సమర్పించాలని మున్సిపల్ ఏఈని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, వార్డు కౌన్సిలర్ లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వాముల దీక్ష ఇరుముడి



వెంకటాపురం నూగూరు, డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామివారి ఆలయంలో బుధవారం ఉదయం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములను ఇరుముడితో ఊరేగింపుగా సాగనంపారు. ఈ సందర్భంగా దేవాలయం లో అధికసంఖ్యలో భక్తులు వచ్చి అయ్యప్ప స్వాముల ఇరు ముడి కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల కన్య స్వాములు గురుస్వామి అయిన రాంబాబు స్వామి రమేష్ స్వామి అయ్యప్ప స్వాములకు స్వామి వారి నామ స్మరణలతో ఇరుముడి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

## మెరుగైన విద్యుత్ కొరకు చర్యాలు

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



నర్సంపేట, డిసెంబర్ 18, మేజర్ న్యూస్,(సూర్య): నర్సంపేట పట్టణంలో మెరుగైన విద్యుత్ కు కోసం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలో చర్యలు చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం ద్వారకపేట రోడ్డులోని బాలాజీ (కే ఎస్ ఆర్) మహిళా డిగ్రీ కళాశాల పరిధిలో నూతన ట్రాన్స్ ఫార్మర్ కు దాదాపు 10 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో బుధవారం ఏఈ విజయ్ భాస్కర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు.పట్టణంలోని 24 వార్డుల్లో ఇప్పటికే విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతూ మెరుగైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నామని అంతే కాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారలు, విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నచోట నిర్మాణాలు చేపట్టడానికి విద్యుత్ డిఈ,ఏఈ ల సహకారంతో ముందుకెళ్తూ నిర్మాణ పనులు చేపడతామని హామీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,విద్యుత్ కార్మికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెంచాలి

**బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట, డిసెంబరు 18, మేజర్ న్యూస్ ( సూర్య): నిత్యవసర సరుకుల రేట్లు రోజురోజుకీ ఆకాశాన్ని అంటుతున్నాయని పెరిగిన ధరల కనుగుణంగా హమాలి కూలి రేట్లు పెంచాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.మార్కెట్ ఖరీదు, ఫర్టిలైజర్ యూనియన్, ఐరన్ అండ్ మర్చంట్ యూనియన్ అధ్యక్షుడు వంగేటి గోవర్ధన్, దోమ కుంట్ల సురేష్ బూర అశోక్ కు బిఆర్టియు,ఏఐటియుసి అనుబంధం హామాలి సంఘల ఆధ్వర్యంలో నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోనె యువరాజు హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు నూతన రేట్ల ఒప్పందం ఉంటుందని డిసెంబర్ 21 తో ఆ గడువు పూర్తవుతుంది కావున నూతన రేట్ల అగ్రిమెంట్ చేసుకోవడానికి కార్మిక సంఘాలతో చర్చలు



నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండెబోయిన కొమరయ్య, హమాలి పెద్దమనుషులు ఎడ్ల నాగులు,యారా చంద్రమౌళి,వడిచెర్ల శ్రీనివాస్,గాండ్ల రాములు,రమేష్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ షమీమ్ అక్తర్ కు ఘన స్వాగతం



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు జిల్లా కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి మొక్కలను అందించి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి ప్రజలు, వివిధ వర్గాల నుండి వినతులు, అభిప్రాయాలను జస్టిస్ షమీమ్ అక్తర్ సేకరిస్తారని జిల్లా అధికారులు తెలిపారు.





## నర్సంపేట పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి కిరణ్





నర్సంపేట, డిసెంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య): పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ ను నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది, వారి యొక్క కిట్ ,ఆర్టికల్స్, పోలీస్ స్టేషన్ రికారడ్స్ ను, కోర్టుకు సంబంధించిన రికారడ్స్ ను తనిఖీ చేశారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క బాగోగులను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణలో పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సిఐ రమణమూర్తి, ఎస్సైలు రవికుమార్, అరుణ్ తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేఅవుట్ అనుమతుల కోసం లేఅవుట్ కమిటీ ప్రత్యేక సమావేశం



నర్సంపేట, డిసెంబరు 18,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపల్ పరిధిలోని లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిపై కమిటీ సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి రత్న కుమారి, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్. జోనా సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి జితేందర్ రెడ్డి, డిసిసిపి సాగునీటిపారుదల శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





ప్రపంచమంతా జరుపుకునే

## గొప్ప పండుగ క్రిస్మస్

### పరకాల మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్



పరకాల, డిసెంబర్ 18, సూర్య న్యూస్, ప్రపంచమంతా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ పండుగ అని పరకాల మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం సిఎస్ఐ బెతల్ ఆశ్రమంలో క్రీస్తు యేసు జన్మదిన వేడుకలు స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల ఆరాధ్య దైవమైన యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్టమస్ గా జరుపుకుంటారని చెప్పారు. క్రీస్తు పుట్టిన రోజు ఎంతో పుణ్య దినమని, మానవుని జీవితములో , సృష్టిలో లోకంలో , దేవునిని ఆరాధించే దాని కంటే మఖ్యమైనది ఏది లేదని క్రీస్తును కొనియాడారు. కార్యక్రమంలో మిషనరీ ఇంచార్జ్ రెవరెండ్ ప్రదీశ్ బాబు అయ్యగారు. వార్డెన్ గీతా మేడం, ఆయా భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చలో రాజ్ భవన్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



పరకాల, డిసెంబర్ 18, సూర్య న్యూస్, ప్రధాని నరేంద్ర మోడి వైఖరిని ఖండిస్తూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి పిలుపు మేరకు బుధవారం టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ నిరసన కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు కొలుగూరి రాజేశ్వర్ రావు, దార్న వేణు, మేరుగు శ్రీశైలం, మహమ్మద్ రిజ్వి, పసుల భద్రయ్య, బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### మెనూ ప్రకారం భోజనం అందించాలి

### వస్తువుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కాళేశ్వరం గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి (కాళేశ్వరం) డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని, క్రమం తప్పక నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కూరగాయలు, బియ్యం భద్రపరిచే స్టోర్ రూము, కిచెన్, ఆర్ ఓ ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్, నూత న మెనూ చార్ట్ లను పరిశీలించారు. నాణ్యత లేని వస్తువులు వినియోగించొద్దని సూచించారు. అనంతరం8, 10వ తరగతి విద్యార్థులతో ముకాముఖీ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 8వ తరగతి హిందీ, 10 తరగతి ఇంగ్లీష్ పాఠాలను చదివించి గుడ్ బాగా చదువుతున్నారని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకుని సివిల్ సర్వీసెస్ అధికారులుగా, వైద్యులుగా, ఉపాధ్యాయులుగా, సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. స్టీమ్ ద్వారా వంట చేసే పరికరాలకు మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తేవాలని సూచించారు. విద్యార్థులు కంప్యూటర్ విద్యలో నైపుణ్యం సాదించాలని సూచించారు. 17 కంప్యూటర్లు అందుబాటులో ఉండగా కొన్ని పనిచేయడం లేదని మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ కార్యాలయం లో క్రిస్మస్ వేడుకలు

### క్రిస్టియన్ పెద్దల సమక్షంలో మహిళా అధ్యక్షురాలు

### అర్చన తో కలిసి కేక్ కట్ చేసిన కలెక్టర్




వరంగల్ ప్రతినిధి డిసెంబర్18 మేజర్ న్యూస్(సూర్య): క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమక్షంలో వివిధ సంఘాల పాస్టర్స్ తో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేషనల్ క్రిస్టియన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.అనంతరం తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘాల పాస్టర్స్ సమక్షంలో క్రిస్టియన్ పరిరక్షణ కమిటీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కర్లకంటి అర్చన తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షురాలు,లక్ష్మీపురం తెలుగు బాప్టిస్ట్ చర్చి సెక్రెటరీ కర్లకంటి అర్చన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ,జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకవీరా ఆలయానికి మహర్దశ

### కనుమరుగవుతున్న చరిత్రకు జీవం

### త్వరలో ఏకవీరా దేవి ఆలయ పునరుద్ధరణ పనులు

### ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

### జిల్లా కలెక్టర్ : డాక్టర్ సత్య శారదా



గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య)కాకతీయుల కాలంనాటి పురాతన ఆలయం,రాణి రుద్రమాదేవి పూజలు చేసిన ఏకవీర దేవి ఆలయానికి మహర్దశ వచ్చింది.మొగిలిచర్ల గ్రామంలోని కాకతీయ ఇలవేల్పు ఏకవీరా దేవి ఆలయ పునరుద్ధరణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం కలెక్టర్ మొగిలిచర్ల గ్రామంలో పర్యటించారు. శిథిలావస్థకు చేరుకున్న ఆలయాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ ,పర్యాటక , రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు.ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.మొగిలిచెర్ల గ్రామ చరిత్ర, ఏక వీర దేవాలయ చరిత్రను టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్య విపులంగా కలెక్టర్ కి వివరించారు.వందల సంవత్సరాల క్రితం కాకతీయులు నిర్మించిన ఎకవీర దేవి ఆలయాన్ని పరిరక్షించాలని,ఆలయ అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని, పురావస్తు శిల్పాలను పరిరక్షణ చేయాలని,ఇతర మౌలిక సదుపాయలను ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ జిల్లా అధికారి మల్లు నాయక్ ను కలెక్టర్ ఆదేశించారు.పునరుద్ధరణ పనులను చేపట్టి ఆలయాన్ని ప్రజలు , పర్యాటకులకు సందర్శనార్థం అందుబాటులోకి తేవాలని సూచించారు. వాటికి కావాల్సిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఆలయ భూములకు సంబంధించి సర్వే చేయాలని తహసీల్దార్ రియజుద్దీన్ ను ఆదేశించారు.గ్రామంలో వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న శిల్పాలను ఒకే చోట భద్రపరిచి ప్రదర్శనకి ఏర్పాట్లు చేయాలని సూచించారు..ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడేపు రమేష్ మాట్లాడుతూ మొగిలిచర్ల చరిత్రలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం దేవాలయ పునర్నిర్మాణానికి మొదటి మెట్టు అన్నారు.గ్రామస్తులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని అన్నారు. ఐక్యమత్యమే మహాబలంగా పార్టీలకతీతంగా అందరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక అధికారి శివాజీ,జిల్లా పురావస్తు శాఖ మల్లు నాయక్,కార్పొరేటర్ మనోహర్,స్థానికులు కైలాస భాస్కర్,బెజ్జాల కుమారస్వామి,కుసూరి యాదగిరి,కర్రి కుమారస్వామి, కటకం సురేందర్,కొత్తపెల్లి కుమారస్వామి,జీపు బిల్లా రమేష్, కానగోని రఘుపతి,లెంకలపల్లి స్వామి, కునమల్ల రవి వనపర్తి కట్ట స్వామి గణిపాక ప్రభాకర్,అంచూరి సదానందం, ఎర్రం సూరయ్య,చిగురు కుమార్,నరిశెట్టి చంద్రమౌళి,కొత్తపెల్లి రమణ,బెజ్జాల రంజిత్,పుచ్చ దిలీప్ కుమార్ ఉన్నారు.



# ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం

**విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ ను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించిన ఎంపీడీవో గుండె బాబు**

**రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే వాహనదారులు ఓవర్ స్పీడ్ డ్రైవ్ ను తగ్గించుకోవాలి**



కమలాపూర్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని హుజురాబాద్ – పరకాల ప్రధాన రహదారి అయిన విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ కారణంగా తరచూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు రోజుల వ్యవధిలోనే ఆ స్పీడ్ బ్రేకర్ కారణంగా నలుగురు కి స్వల్ప గాయాలు అయి ప్రమాదం నుండి బయటపడ్డారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకముందే స్పీడు బ్రేకర్ ని తొలగించాలని విద్యుత్ సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు, హామాలి కార్మికులు డిమాండ్ చేశారు. స్పందించిన ఎంపీడీవో గుండె బాబు స్థానిక సీఐ హరికృష్ణ, ఆర్ అండ్ బి అధికారులు డి.ఈ రాజు, ఏ.ఈ జయశ్రీ లతో కలిసి తరచూ ప్రమాదాలు జరుగుతున్న స్పీడ్ బ్రేకర్ ను పరిశీలించారు. వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్ సమస్యను పరిష్కరిస్తామని వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు కూడా ఓవర్ స్పీడ్ తో డ్రైవింగ్ చేయరాదని, వెళ్లే దారిలో ఏదైనా గ్రామం వస్తుందంటే స్పీడ్ ని తగ్గించుకుని డ్రైవింగ్ చేయాలని అలాంటప్పుడు ప్రమాదాలు



సంభవించకుండా ఉంటాయని వాహనదారులకు ఎంపీడీవో గుండె బాబు సూచించారు.

# రుణమాఫీ కాని రైతులు అధైర్య పడొద్దు

**ప్రతిపక్ష పార్టీల మోసపు మాటలు నమ్మి అపోహలకు గురికావద్దు**

**రైతన్నలకు అండగా ఉంటానన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట,18డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడ్డదని ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోవద్దని వర్ధన్న పేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు.రుణమాఫీ కానీ రైతులు బ్యాంక్,పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,రుణం పొందిన ఖాతా నెంబరుతో కూడిన పత్రాల ను వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులను సంప్రదించి సంబంధిత పత్రాలను అందజేయాలని సూచించారు.వారు హనుమకొండ లో తన నివాస క్యాంప్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి ధ్రువపత్రాలను సమర్పిస్తారని తెలిపారు. అనంతరం తమ కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించి రుణమాఫీ కాకపోవడానికి గల కారణం తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.




## ఏకీకృత పెన్షన్ ను వ్యతిరేకించిన సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా ఖండించిన సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్ . బుధవారం కమలాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో డిసెంబర్ 22న వరంగల్ లో జరగనున్న కాకతీ కదనభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దిల్షాద్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల తో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని కోశాధికారి రంగ రాజు రంగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేష్ ,జి విజయ, విష్ణుమూర్తి ,అశోక్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా సంగి రవివర్మ



టేకుమట్ల డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యా ల గ్రామానికి చెందిన సంగి రవివర్మను బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ బుధవారం తెలిపారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యం చేయడం కోసం బహుజన సమాజ్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి అణగారిన, అట్టడుగు వర్గాల ప్రజలందరూ కార్యోన్ముఖులై పనిచేయాలని బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన సంగి రవి వర్మ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ఈసీ మెంబర్ సంగి రవి ( బీఎస్పీ మాజీ మండల అధ్యక్షులు )తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడతో ఉజ్వల భవిష్యత్ ఉంటుంది

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ పోగుల సారంగపాణి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్18,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్ పోగుల సారంగపాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పోగుల సారంగపాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. అందులో కబడ్డీ క్రీడతో క్రీడాకారుల మధ్య స్నేహాభావంతో పాటు మానసిక ఉల్లాసం,శరీర దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు.బాలికల జట్టుకు ఎంపిక అయిన క్రీడాకారిణిలు తేది 22-12-2024 నుండి 25 /12 /2024 హకీంపేట్ స్పోర్టట్స్ స్కూల్లో యందు జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో జనగామ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు.అలాగే బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు తేదీ 27 /12/2024 నుండి 30 /12/ 2024 వరకు జనగామ జిల్లా యందు నిర్వహించబడు జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులు రాష్ట్ర ,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.బాలికల విభాగంలో రెండు జట్లను, బాలుర విభాగంలో రెండు జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని సారంగ పాణి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో కొమురయ్య, అసోసియోషన్ జిల్లా కార్యదర్శి తోటకూరి గట్టయ్య,జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోగుల నరేందర్ గౌడ్,జాయింట్ సెక్రెటరీ తోటకూరి వెంకటేశ్వర్లు, అన్న దాతలు ఇంజపూరి హరీష్,దండ్రె సమ్మయ్య, ఎంజె ఆర్ దాబా యాజ మాన్యం ,వ్యాయామ ఉపాధ్యాయులు రాజు ,మోహన్ ,సుధాకర్,అన్నెపు కుమార్,నాయకులు చేపూరి ప్రభాకర్,పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు పాడిగేదెలను అందించాలి

**లబ్ధిదారుల ఎంపిక జరిగి 5 సంవత్సరాలు అవుతున్న అధికారులు గ్రౌండింగ్ లేదు**

**లోకల్ గేదెలను మాత్రమే పంపిణీ చేయాలి**

**వార్షిక ప్రణాళికను వెంటనే ప్రకటించి అమలు చేయాలి**

**డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్**



ఆత్మకూర్ ,డిసెంబర్ 18, (సూర్య న్యూస్): గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన మినీ డెయిరీ పాడి గేదెల యూనిట్ లబ్ధిదారులకు వెంటనే గ్రౌండింగ్ చేసి రెండవ విడత పాడి గేదెలను అందించాలని దళిత బహుజన ఫ్రంట్ డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం హనుమకొండ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటయ్య కు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ ఆత్మకూర్,దామెర మండలాలలో 2018 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూపాయలు నాలుగు లక్షల వ్యయంతో నాలుగు పాడి గేదెల కల్గిన 175 మినీ డైరీ యూనిట్లు మంజూరయ్యాయని వీటిని గ్రౌండింగ్ చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ కొంతమందికి మాత్రమే మొదటి విడతగా హర్యానా రాష్ట్రానికి చెందిన నాసిరకం రెండు గేదెలను మాత్రమే పంపిణీ చేసి రెండవ విడత రెండు పాడిగేదెలను పంపిణీ చేయకుండా, బ్యాంకులు నిరాకరిస్తున్నారు అన్న సాకుతో చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా పథకాన్ని వెంటనే గ్రౌండింగ్ చేసి లబ్ధిదారులకు నాణ్యమైన లోకల్ పాడి గేదెలను మాత్రమే పంపిణీ చేయాలని 2024-25 సంవత్సరం వార్షిక ప్రణాళిక ప్రకటించి బ్యాంకులతో సంబంధం లేకుండా పూర్తిగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే కొత్త లబ్ధిదారులకు రుణాలను అందించాలని కోరారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు పాడి గేదెలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ నాయకులు గిన్నారపు మైబు,మాదాసి స్వామి, గిన్నారపు రాజు,మాదాసి రాజేష్ తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి నిర్మాణానికి మాజీ వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి 50 వేల ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్18,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంతాటికొండ గ్రామంలో ఎడమ యాదవ కుల సంఘం మల్లన్న గుడి నిర్మాణానికి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి 50,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న గుడి నిర్మాణంలో తాను భాగస్వామి కావడం తనకెంతో అందంగా ఉందన్నారు.మల్లన్న దీవెనలు ఎడమ యాదవ కులస్తులకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, బర్మా మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, గ్రామ పెద్దలు ఎడమ గట్టయ్య, ఎడమ బుచ్చి కొమురయ్య, మేకల సమ్మయ్య, మారపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర సర్వశిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన చిరంజీవి

స్టేషన్ ఘనపూర్,డిసెంబర్18,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించి, వారికి పర్మినెంట్ చేయాలని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి అన్నారు. జన గాం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత 9 రోజులుగా చేస్తున్నా నిరవధిక సమ్మెలో బుధవారం చిరం జీవి పాల్గొని వారికి మద్దతు తెలియపరచడం జరిగింది.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ 18ఏళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నా సమగ్ర సర్వశిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని , హెల్త్ కార్డులు, ఆరోగ్య భీమా, జీవిత బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ , మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రెసియా అందజేయాలని కోరారు. పార్ట్ టైం ఉద్యోగులను ఫుల్ టైం ఉద్యోగులుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనం, ఇక నైనా పర్మినెంట్ అవుతుందని ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల బ్రతుకులు మారడం లేదన్నారు. గత సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో అప్పటి పీసీసీ హోదాలో వచ్చి మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు సరైన న్యాయం చేసి, మిమ్ములను రెగ్యులర్ చేస్తామని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని , ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకొని ఉద్యోగులకు న్యాయం చేసి సమగ్ర శిక్ష ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సరైన న్యాయం జరిగేలా ప్రకటన చేసి వారిని ఆదుకోవాలన్నారు. నిరవధిక సమ్మె చేయడం ద్వారా కేజీబీవీ పాఠశాలలో చదువులు కొనసాగడం లేదన్నారు. దీని వలన విద్యార్థినులు చదువులో వెనుకబడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్నా నిరవధిక సమ్మెను విరమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్నా పోరాటానికి భారత రాష్ట్ర సమితి, అనుబంధ విద్యార్థి విభాగం అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోరెంట్ల యాదగిరి,లవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ఆత్మకూర్ డిసెంబర్ 18, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రావుల మధుసూదన్,కందకట్ల దామోదర్ కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుధవారం ఉదయం పరామ ర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలను పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆత్మకూరు గ్రామంలో మృతిచెందిన కరివేధ రాంరెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ





ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లేతఆకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బుల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్ , రేవూరి సంపత్ రెడ్డి , నత్తి సుధాకర్,ఎండి అంకుస్, సాగర్, మాజీ సర్పంచ్లు కోరే లలిత రమేష్, సావురే కమలా రాజేశ్వరరావు,చిట్టే రవి,మాజీ ఎంపిటిసిలు మందపెల్లి మమత రవీందర్,మందపెల్లి సంజీవయ్య,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షా మధుకర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మందపెల్లి మధుకర్, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించండి

### సీఎం రేవంత్ రెడ్డిని కోరిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య ): డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్





రాంచందర్ నాయక్,మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రామసహాయం సురేందర్ రెడ్డి తో కలిసి నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.గత టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఏమీ జరగ లేదన్నారు.ప్రజల సౌకర్యార్థం కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టడంతోనే సమస్యలు తొలగిపోతాయని కోరారు.ఈ అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టుగా తెలిపారు.

# విద్యాభివృద్ధిలో ఏటీసీ సేవలు ప్రశంసనీయం



### ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య

### ఉన్నత పాఠశాలకు రూ. 50 వేల తో ఎన్ఆర్ఐలు సామాగ్రి వితరణ

గణపురం రూరల్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: విద్యాభివృద్ధిలో అల్బెనీ తెలంగాణ కమ్యూనిటీ సేవలు ప్రశంసనీయమని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. అల్బెనీ తెలంగాణ కమ్యూనిటీ (ఎటీసీ) న్యూయార్క్ ఆద్వర్యంలోమండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గర్రెపెల్లి శివశంకర్ కుమారుడు ఎన్ఆర్ఐ శశిధర్ నేతృత్వంలో సంస్థ ప్రతినిధులు గర్రెపెల్లి తిరుపతమ్మ, బలిదె వెంకటేశ్వర్లు దంపతులు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 50 వేలతో స్పోర్ట్స్, మ్యాథమెటిక్స్ మెటీరియల్, సౌండ్ సిస్టమ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...అమెరికాలో స్థిరపడి పుట్టిన గడ్డపై మమకారంతో ఎన్ఆర్ఐ గర్రెపెల్లి శశిధర్ తమ ఏటీసీ సంస్థ ద్వారా పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థులకు విలువైన సామాగ్రిని అందించడం అభినందనీయమని కొనియాడారు. వారు అందించిన క్రీడా, గణిత సామాగ్రి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. దాతల చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలతో ఉన్నతిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్, ఎంపీపిఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, తంగళ్ళపల్లి వెంకన్న, ముస్తాఖ్, హేమలత, పీడీ సరిత తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్ఓఆర్ చట్ట ఆమోదం ఆదివాసీలకు చీకటి రోజు

### ఎల్టిఆర్ చట్టాన్ని బొంద పెట్టిన రేవంత్ రెడ్డి

### జిఎస్పీ దీక్షకు మద్దతు ప్రకటించిన ఏ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

### ఎల్టిఆర్ చట్ట విధ్వంస కారిగా నూతన ఆర్వో ఆర్ చట్టం

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 18 సూర్యా మేజర్: షెడ్యూల్ చట్టాల పైన ఉక్కు పాదం మోపుతూ ఆదివాసీల భూమి హక్కును కాల రాస్తూ ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన ఏ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. జీఎస్పీ ఆధ్వర్యంలో పూనెం సాయి చేపట్టిన రిలే నిరాహార దీక్షకు నర్సింహా మూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దండ వేసి మూడో రోజు దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుధవారం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బిల్లు గిరిజనుల అస్థిత్వాన్ని బొంద పెట్టే విధంగా ఉందని అన్నారు. 2020 లో కేసీఆర్ తెచ్చిన భూ చట్టాన్ని షెడ్యూల్ ఏరియాలో యదా తదంగా కొనసాగిస్తూ ఉన్నారని ధ్వజం ఎత్తారు. ఆనాడు ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు ఇచ్చిన భూమి హక్కులకు కొనసాగింపు గా రైట్స్ ఆఫ్ రికారడ్స్ చట్టం ఉందన్నారు. కెసిఆర్ నియంతృత్వ వారసత్వ విధానాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల అంత కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడ్డారని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి గిరిజనులకు వెన్నుపోటు పొడిశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన భూ చట్టం లో గ్రామ కంఠ భూములకు, అక్రమంగా గిరిజనేతరుల సాగులో భూముల కు హక్కులు షెడ్యూల్ ఏరియాలో కల్పించడం అంటే గిరిజనులను నయ వంచన చేయడమే అన్నారు. ఈ బిల్లు, అప్పీల్ మరియు రివిజన్ అధికారుల ద్వారా విచారణల కోసం 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ (సీపీసీ ) నుండి నిబంధనలను వర్తింపజేస్తుంది. అయితే షెడ్యూల్ ప్రాంతాలకు సి.పి.సి. (సీపీసీ ) వర్తించదు, ఇక్కడ సివిల్ వివాద విచారణ కోసం ఏజెన్సీ రూల్స్, 1924 అమలులో ఉన్నాయి అని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ప్రవేశ పెట్టిన ఆర్ ఓ ఆర్ చట్టం బిల్లును తక్షణమే ఉప సంహారించు కోవాలని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ కాలని ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూమి పైన కుట్ర చేసి ఆడవాళ్ళ పైన అత్యంత పాశవికంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.సాగులో ఉన్న భూములను గుంజుకొని పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం లో గిరిజనేతరుల కుట్ర దాగి ఉందన్నారు. 145 సెక్షన్ తహసీల్దార్ పెట్టడం లో అంతర్యం ఏమిటన్నారు. గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూముల పైన 145 సెక్షన్ ఎందుకు పెట్టడం లేదో ఆదివాసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పూనెం సాయి చేస్తున్న దీక్షను భగ్నం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. కొమరం భీమ్ ఆదివాసీలు చేస్తున్న పోరాటం న్యాయమైనది అన్నారు. తహసీల్దార్ స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. నాయకులు మహేష్, రవి, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్(సూర్య): లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘనపూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ హనుమకొండ వారిచే జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం లోని మమత హాస్పిటల్ లో నేడు నిర్వహించే ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివునిపల్లి క్లబ్ అధ్యక్షుడు ఎండి దస్తగిరి కోరారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పరిక్షలు గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. శిబిరంలో కంటిలో దుర్మాంసం పెరిగినవారికి ఉచితంగా హన్మకొండలోని శరత్ కంటి ఆసుపత్రి యందు ఆపరేషన్ చేయబడునని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నుండి ఆసుపత్రి వారు వారి వాహనములో తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయించి రెండు రోజులు వారి ఆసుపత్రిలో ఉంచుకొని తగిన మందులు ఇచ్చి తిరిగి వారి వాహనములోనే ఘనపూర్ వరకు పంపించగలరని తెలిపారు. కావునకంటి ఆపరేషన్ చేయించుకొనువారు తమ వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు లతో పాటు రెండు రోజులకు కావలసిన బట్టలు తీసుకొని వెళ్ళవలెనని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# యువత సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి

### డాక్టర్ మార్క శంకర్ నారాయణ, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్

హనుమకొండ, డిసెంబర్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: యువత సామాజిక స్పృహ ను పెంపొందించు కోవాలని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శంకర్ నారాయణ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో హనుమకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'సామాజిక స్పృహ శాస్త్రీయ దృక్పథం' అనే అంశంపై ఏర్పరిచిన రాజకీయ విజ్ఞాన శిక్షణా తరగతిలో డాక్టర్ మార్క శంకర్ నారాయణ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు సామాజిక స్పృహ కొరవడుతున్నదని అందుకే యువత సామాజిక స్పృహను పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.స్వాతంత్రం వచ్చి డెబ్బై ఐదు ఏళ్ళు గడిచినా ఇంకా ఈ దేశం కులతత్వం, మతత్వం కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్న ఈ వేళ అధికారులు, పాలకులు అవినీతి కూపంలో పీకల లోతుదాకా ఇరుక్కొని దేశాన్ని అధోగతి పట్టిస్తున్న సమయంలో, స్వాతంత్రోద్యమంలో పైసా వంతు పాత్రలేని మనువాద ఫాసిస్ట్ పాలకుల చేతుల్లో దేశభక్తి నామ కీర్తనలో దేశమే అంగడి సరుకుగా మారుతున్న ఈ వేళ, మూఢనమ్మకాలతో, అశాస్త్రీయ భావాలతో దేశం ఆగమవుతున్న ఈ వేళ, సమాజంలో చదువుకున్న వాళ్లలో సైతం సామాజిక స్పృహ శాస్త్రీయ దృక్పథం కరువవుతున్నదని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ ఆవేదన చెందారు. సామాజిక స్పృహ అంటే సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే సోయి, సమాజం మారాలనే తండ్లాట, సమాజం గతం కంటే వేయి రేట్లు మెరుగైన స్థితిలో ఉండాలని కోరుకోవడం. సామాజిక స్పృహ అంటే సమాజం పురోగమన దిశలో ఉండాలని కోరుకోవడమని, రాజకీయ, ఆర్థిక, సాంఘీక, సాంస్కృతిక అంశాల్లో సామాజిక స్పృహ ఉండాలని, సమాజంలో ఉన్నతమైన, ఉత్కృష్టమైన సామాజిక స్పృహ ఉన్నవాళే సమాజాన్ని మార్చారని, చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా చిరునవ్వుతో ఉరికంబమెక్కిన విప్లవ వీరుడు కామ్రేడ్ భగత్ సింగ్ 'వాళ్ళు నన్ను చంపుతారేమో కానీ నా ఆలోచనలను చంపలేరని, వాళ్ళు నా శరీరాన్ని నుజ్జునుజ్జు చేయగలరేమో కానీ నా చైతన్యాన్ని నుజ్జునుజ్జు చేయలేరని అన్నారని, ప్రపంచ మేధావుల్లో ఒకరుగా నిలిచిన భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ 'కులం మతం పునాదుల మీద ఒక జాతిని గాని ఒక నీతినిగాని నిర్మించలేమని అన్నారని, అత్యున్నతమైన సామాజిక స్పృహతోనే సమాజంలో శ్రమదోపిడీ జరుగుతున్నదనే సత్యాన్ని మొట్ట మొదటిసారిగా వెలికితీసి తన 'పెట్టుబడి' గ్రంథం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పి దానికి పరిష్కారాన్ని చూపిన మార్క్సిజం సిద్ధాంత కర్త మహనీయుడని, కార్ల్ మారక్స్ మతం గురించి మాట్లాడుతూ భ్రమల్లో మునిగే ప్రజల ఆనందమే మతమని, మతం మత్తుమందని అన్నారని, ప్రజాకవి కాళోజీ సామాజిక స్పృహతోనే కదా ఆకలి మంటలు ఒక చోట అన్నపు రాసులు ఒక చోటని అన్నారని వారు గుర్తు చేశారు. శవాలు గంగానదిలో తేలినా, నిరుద్యోగం విలయతాండవం చేసినా నిత్యావసర ధరలు నింగిని తాకినా, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుకు కరుచవుకగా అమ్మినా యువతలో తెలుసుకోవాలనే సోయి రోజురోజుకు తగ్గిపోతుందని, ఇది దేశానికి ప్రమాదకరమని వారు ఆవేదన చెందారు. చర్చలో మునగాల బిక్షపతి, అశోక్, వెంకట్రాజం, సారంగపాణి, సంపూర్ణ, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# పట్టు పడితే లాభాలే

### పట్టు సాగుతో సిరుల పంట

### తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

గీసుగొండ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య)పట్టు సాగుతో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని,ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని దర్సుతండా గ్రామంలో పట్టు పరిశ్రమ సాగు షెడ్డు నిర్మాణాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలు వేసి నష్టపోకుండా ఆదాయం వచ్చే పట్టు సాగు చేపట్టాలని, గ్రామ రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు.పట్టు పరిశ్రమ అధికారులను శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సూచనల మేరకు పట్టు పురుగుల పెంపకంలో పాటించాలన్నారు.కర్ణాటక రైతులవలె తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ సంయుక్త సంచాలకులు అనసూయ సహాయ పట్టు పరిశ్రమ అధికారి అరవింద్, సంపత్,రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.








## గణపురం పశు వైద్యశాలకు దిక్కేవరు

### రాత్రి 7 దాటిన తాళం వేయలేని దుస్థితి

### బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న డాక్టర్, కాంపౌండర్

### పశు వైద్యశాలకు తాళం వేసిన గ్రామస్తులు

గణపురం, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: గణపురం పశు వైద్యశాల పరిస్థితి దయనీయంగా మారింది. బుధవారం రాత్రి 7 గంటలు దాటిన ఆసుపత్రికి తాళం వేయకపోవడంతో గ్రామస్థులు తాళం వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పశు వైద్యశాలకు డాక్టర్ తో పాటు కాంపౌండర్ పనిచేస్తున్నారు. బుధవారం కాంపౌండర్ కూడా విధులకు హాజరు కాలేదు ఉదయం విధులకు హాజరైన వైద్యుడు మధ్యాహ్నం తాళం వేయకుండానే వెళ్ళిపోయాడు. రాత్రి సమీప దుకాణ సముదాయాల యజమానులు ఆసుపత్రి తాళం తీసి ఉండడం చూశారు. ఆస్పత్రి లోపల ఎంతో విలువైన సామాగ్రి ఉన్నప్పటికీ బాధ్యతారహితంగా కాంపౌండర్ విదులకు హాజరు కాకుండా ఉండడంతోపాటు వైద్యుడు కూడా మధ్యాహ్నామే వెళ్లిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రి నిర్వహణ పట్ల బాధ్యత లేకుండా పనిచేస్తున్న వైద్యుడు కాంపౌండర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ మురళీధర్ రాజ్



కేసముద్రం,డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ మండల ప్రజలకు సూచించారు. బుధవారం ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ..ఇటీవల మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట, గూడూరు మండల కేంద్రల్లో సైబర్ నేరగాళ్ళ ఘరానా మోసాలు బయటపడ్డాయని,ఏఎస్ఐ నంటూ ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేయించుకున్నట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ ని మాట్లాడుతున్నానని మాటలు కలిపి, ఎస్సై కూతురు హాస్పటల్ లో ఉందని, ఆరోగ్యం బాగాలేదని ట్రీట్మెంట్ కు డబ్బులు కావాలని,క్యాష్ ఇస్తానని ఫోన్ పే చేయాలని సైబర్ నేరగాళ్లు కోరడంతో డబ్బులు ఫోన్ పే చేశారని,కొద్దిసేపటి తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలిసి బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.అందువల్ల ప్రజలు ఎవరైనా సరే పోలీసుల మని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే పంపి మోసపోవద్దని, సైబర్ నేరస్థుల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దని, ఎవరైనా ఈ విధంగా ఫోన్ చేసినట్లయితే వెంటనే 1930 ఫోన్ చేసి తెలియజేయాలని ఎస్సై మురళీధర్ రాజ్ మండల ప్రజలను కోరారు.

## ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ కాలనీలు నిర్మించాలి



కేసముద్రం,డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ లోని కట్టు కాలువ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుద్ధవారం ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజ్ మాట్లాడుతూ కట్టు కాలువ వెంబడి గత 40 సంవత్సరాల నుండి నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్సీ ,ఎస్టీ ప్రజలు మార్కెట్లో, ఆయా మిల్లులో కూలి పనులు చేసుకుంటూ గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, ఇప్పటికీ తాడిపత్రిలు రేకుల కింద నివాస%శీ% ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ కాలనీలు నిర్మించి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల వస్తువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వేల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపిడిఓ





**- శంభునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలిన**

**- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి**

**- కిచెన్ షెడ్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి**

కమలాపూర్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో గుండె బాబు సందర్శించారు. మధ్యాహ్న సమయం కావడంతో పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల కోసం వండిన ఆహారము పరిశుభ్రంగా, రుచిగా ఉండటం తో మధ్యాహ్న భోజన కార్మికులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా నిరంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం యొక్క నాణ్యతను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాహితీ రెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలి




కేసముద్రం,డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. అజయ్ సారథి రెడ్డిఅన్నారు.బుధవారం మండలంలోని అమీనాపురం గ్రామంలో సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశం కాసు సాయి చరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశ జాతి సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుంద న్నారు. సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక కార్పోరేట్ శక్తులకు వత్తాసు పలికే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం లో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని,మండల కేంద్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదలను నివారించ వచ్చునని వారు తెలిపారు.గత ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వలన అనేక ప్రమాదాలతో కోట్లాది రూపాయల ఆస్తిని కోల్పోయారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వమై న అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రజల పక్షాన అనునిత్యం ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వలన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతారని విజయ సారధి, అజయ్ సారథి అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, జిల్లా కార్యక సభ్యుడు పెరుగు కుమార్,చింత కుంట్ల వెంకన్న,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, కముటం ఉపేందర్, గుండెల కొమరయ్య, గుండు సోమయ్య ,అందె గురువయ్య,మంద శ్రీను, మడత నారాయణ, పూజారి రవి, సట్ల విజేందర్, చొప్పరి వెంకటయ్య,ఎస్ కే ఇమామ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండండి

### - సిఐ బాబురావు



గూడూరు డిసెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ నెరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా సిఐ బాబురావు అన్నారు , బుధవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ళు కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారని . సైబర్ నేరగాళ్ళు మీకు ఫోన్ చేసి మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుల్/ఏఎస్ఐ / ఎస్సై లము అంటూ కాల్ చేసి వారికి అత్యసరముగా డబ్బులు అవసరం అయ్యాయని, వెంటనే వారి నెంబర్ లకి ఫోనేపే/ గూగుల్ పే చేయాలనీ చెప్పి సాయంత్రం వరకు తిరిగి నగదు/లిక్విడ్ డబ్బులు ఇచ్చేస్తామని మాయమాటలు చెప్పి అమాయకపు ప్రజల వద్ద నుండి డబ్బులు కాజేస్తున్నారు. కావున మండల ప్రజలు అందరు ఇలాంటి సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలు మోసపోకుండా జాగ్రత్త పడాలని, అలాగే మీ చుట్టూ పక్కల వారికి కూడా అవగాహనా కల్పించాలని ఒకవేళ ఈ తరహా ఫోన్ కాల్స్ మీకు వచ్చినట్లయితే వెంటనే ఆ ఫోన్ కట్ చేసి మీ సమీప పోలీస్ స్టేషన్ కు వెళ్ళి అతడి ఫోన్ నెంబర్ వివరాలు తెలియజేయాలని ఆయన అన్నారు.

# గుంత తీశారు.. పూడ్చడం మరిచారు..





**- పైపు మరమ్మతు సరే.. రోడ్డు మరమ్మతేది సార్**

**- అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట**

మరిపెడ,డిసెంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):చదివేస్తే ఉన్న మతి పోయింది అన్న చందంగా తయారైంది మరిపెడ మండలం భూక్య తండా గ్రామపంచాయతీ అధికారుల తీరు.మరిపెడ మండలం భూక్య తండా గ్రామపంచాయతీలో అంగన్వాడీ సెంటర్ కు వెళ్లే బజారులో మిషన్ భగీరథ పైపు లీకేజీ కారణంగా నీరు వృధాగా పోయేది..చదురు లీకేజీకి మరమ్మతు చేయడానికి గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది లీకేజీ ప్రాంతంలో గుంత తవ్వి పైపులకు మరమ్మతులు చేశారు.నీరు లీక్ కాకుండా మరమ్మతులు చేసిన అధికారులు రహదారికి మాత్రం మరమ్మతులు చేయకుండా వదిలిపెట్టారు. రిపేరు చేయడం వరకే మా పని.. బాగు చేయటం మా పని కాదు అన్నట్లు వదిలివేయటంపై తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం అంగన్వాడికి పిల్లలు వెళ్లి వస్తుంటారు ఈ క్రమంలో అడపాదప ఒకరిద్దరి పిల్లలు గుంతలో పడుతున్నారని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా ప్రధాన రహదారి కూడా గుంత అనుకొని ఉండటంతో రాత్రులు ద్విచక్ర వాహనదారులు గుంతకనపడక కింద పడిన దాఖలాలు కూడా ఉన్నాయి అంటున్నారు.రోజులు గడుస్తున్న అధికారుల నిర్లక్ష్యంపై తండావాసులు మండిపడుతున్నారు. సగం మరమ్మతు పనిచేసి.. మిగతా పని తనది కాదు నట్టు వదిలివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతుల కోసం తీసిన గుంతను పూడ్చి రోడ్డును యధాతథంగా చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకారాన్ని అందజేసిన ఆరోగ్యశాఖ అధికారి







**టిబి వ్యాధిగ్రస్తులు మందులు,**

**మంచి పోషకారాన్ని తీసుకోవాలి**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్18 మేజర్ న్యూస్(సూర్య)జాతీయ క్షయనివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా క్షయనివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగులు క్షయ వ్యాధిగ్రస్తుల కోసం పోషకారాన్ని వారి సొంత నిధులతో సమకూర్చి క్షయ వ్యాధిగ్రస్తులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు,డిప్యూటీ డిఎంహెచ్వో మరియు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ మోహన్ సింగ్,టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్,డెమో అనిల్ కుమార్,క్షయ వ్యాధి నివారణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు చేయితనిస్తూ వారికి పోషకాహారాన్ని అందించిన జిల్లా క్షయనివారణ సంస్థ సిబ్బందిని అభినందించారు.క్షయ వ్యాధి నివారణకై వ్యాధిగ్రస్తులు మందులతో పాటు సరైన పోషకాహారాన్ని కూడా తీసుకోవాలి అన్నారు.ఈ పోషకాహారం రోగ నిరోధక శక్తిని పెంచడంలో మరియు టిబి వల్ల బలహీనమైన శరీరానికి కూడా శక్తిని ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా క్షయనివారణ అధికారి కార్యాలయ సిబ్బంది,ప్రభాకర్, రంజిత్,వేణుగోపాల్,నరేష్, మాధవి,సుభాషిని,సంకీర్తన, నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కబడ్డీ కోచింగ్ క్యాంపులను ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి రాందాస్



నెల్లికుదురు డిసెంబర్ 18 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులుకబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరచడానికి కోచింగ్ క్యాంపులు సహకరిస్తాయనిమండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు.బుధవారం మండలంలోని ఆలేరు గ్రామంలోనిస్థానిక ఉన్నత పాఠశాలలోజిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలోఎంఈఓ రాందాస్,జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సంద వీరన్న జూనియర్ బాల బాలికల కబడ్డీకోచింగ్ క్యాంపులను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాల నుండి 16బాలురు,16 బాలికలలు గల విద్యార్థులుకోచింగ్ క్యాంపులో పాల్గొన్నారనిఅన్నారు.మహిళల శిక్షణ శిబిరం డిసెంబర్ 22 వరకు కొనసాగుతుందని,పురుషుల శిక్షణ శిబిరం డిసెంబర్ 27 వరకుఉంటుందని అన్నారు.రాష్ట్ర కబడ్డీ పోటీలలోబాలికల జట్టు హైదరాబాదులో పాల్గొంటుందని,బాలుర జట్టు జనగాం లో జరిగేరాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని,ఈ క్రీడాకారులుకోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోక్యాంపు కన్వీనర్ బిసు యాకన్న,ఉపాధ్యక్షులు గంధసిరి శ్రీనివాస్,తోట ఏకాంబరం,జాయింట్ సెక్రెటరీ గుమ్మల సురేందర్,స్థానిక పిడి మహమ్మద్ఇమామ్,ఉపాధ్యాయుడు నవీన్,సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మరిపెడ హై స్కూల్ విద్యార్థిని




మరిపెడ,డిసెంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాల విద్యార్థిని సోనియా మహబూబాబాద్ జిల్లాలో జరిగిన జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో ద్వితీయ స్థానం పొంది,తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపికైనది. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు మొమెంటో స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం విద్యార్థి సోనియాను,గైడ్ టీచర్స్ శౌరి, జహెదాబేగం ను అభినందించారు.రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో కూడా విజయం సాధించాలని విద్యార్థినిని ఆశీర్వదించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి,దేవుల,శ్రీశైలం,నెహ్రూ, స్వప్న,ప్రకాష్,లెనిన్,రమేష్ రెడ్డి, ప్రసాదరావు,సురేష్, బాబురావు,సారయ్య, అనిత,మంజుశ్రీ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు గోపాల మిత్రుల సేవలను వినియోగించుకోవాలి

### పశు వైద్య శిబిరం ప్రారంభించిన పశు వైద్యాధికారులు

### డాక్టర్ వినయ్ డాక్టర్ శ్రీరామ్



పరకాల రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్:జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో బుధవారం ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని చర్లపల్లి పశువైద్య అధికారి డాక్టర్ వినయ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పశువులు యద కు వచ్చినపుడు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమగర్భధారణ చేయడం వల్ల మేలుజాతి ఆడదూడలు పుడుతాయని, రైతులు గోపాలమిత్రుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం .నడికుడ పశు వైద్యఅధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ దూడలకు నట్టాలనివారణ మందులను త్రాగించుకోవాలని, పశుగ్రాసలు పెంచుకోవాలని రైతులకు తగు సూచనలు ఇచ్చారు . ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి పశువైద్య సిబ్బంది రవీందర్, లాల్ సింగ్, గోపాలమిత్రలు హనుమంతరావు, చిరంజీవి మరియు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల కాంగ్రెస్ నేతలు




పరకాల రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్: బుధవారం ఎఐసిసి ఆదేశాల మేరకు, టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం దేశ ప్రతిష్టలు దెబ్బతీసేలా గౌతమ్ ఆదానిపై ఆర్థిక అవకతవకలు, మణిపూర్ అల్లర్ల పై ప్రధాని మోడీ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారంగా ఇందిరా పార్క్ నుండి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ అనంతరం రాజ్ భవన్ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఏఎంసి ఛైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి,పర్నెం మల్లారెడ్డి, మాజీ ఓడిసిఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ పరకాల పట్టణ అధ్యక్షులు మచ్చ సుమన్ పాల్గొన్నారు.

## ఏసీపీకి మెమోరాండం అందజేసిన సీనియర్ సిటిజన్స్




పరకాల రూరల్ డిసెంబర్ 18 మేజర్ న్యూస్: పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబును బుధవారం పరకాల సీనియర్ సిటిజన్స్ వెల్ఫర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థ కమిటీ సభ్యులు ఏసిపి సతీష్ బాబుకు మెమోరాండం అందజేశారు. తల్లిదండ్రులు వృద్ధులు పోషణ, సంరక్షణ చట్టాన్ని 2007ను అమలు చేసి వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని ఆ వినతి పత్రంలో కోరడం జరిగింది. ఈ బృందంలో పరకాల సిఐ క్రాంతి కుమార్ తో పాటు పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు రేపాల నరసింహ రాములు, గౌరవాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య,సంయుక్త కార్యదర్శి ముదురుకోళ్ల సంపత్, ప్రచార కార్యదర్శి సుంకర రామన్న, రేగూరి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ





కేసముద్రం,డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దాత తోడేటి వెంకన్న సహకారంతో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు సుమారు రు.15 వేల విలువగల స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...విద్య క్షేత్రంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవ్యజ బంధువుగా ఉండాలని, ప్రతి విద్యార్థి లిటిల్ టీచర్ కాన్సెప్ట్ ను పెంపొందించు కోవాలని,100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేస్తూ బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించు కునేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయు లు చెప్పినటువంటి పాఠ్యాంశాలను అవగా హన చేసుకుని స్టడీ మెటీరియల్ ను ఉపయోగిస్తూ పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని పేర్కొంటూ, ప్రభుత్వ బడులకు దాతల సహకారం ఎంతో అవసరమని, ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత తోడేటి వెంకన్న ను డీఈవో రవీందర్ రెడ్డి ప్రశంసిం చారు.అదేవిధంగా మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ...ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థులని మన అందర్నీ పేదరికం నుంచి గట్టెక్కిం చడానికి చదువు ఒకటే మార్గమని,ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకన్న, జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు, ప్రధానోపాధ్యాయులు బి. రాజు,ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య తో పాటు పలువురు ఉపాధ్యాయ,ఉపాధ్యా యినీలు పాల్గొన్నారు

## డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుని స్థానంలో వేరొక ఉపాధ్యాయుని వెంటనే నియమించాలి



### ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రామరాజు రాధిక

నెల్లికుదురు డిసెంబర్ 18 మేజర్ న్యూస్(సూర్య)పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్యనుఅభ్యసించడంలోఎదుర్కొనే ఇబ్బందులకు మండల విద్యాశాఖ అధికారి కారణమవడం దురదృష్టకరమని ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రామరాజు రాధిక అన్నారు.బుధవారంమండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నైనాల ఎంపియుపిఎస్ పాఠశాలకువెంటనే మరొక ఉపాధ్యాయుని నియమించాలని ఆదర్శ పాఠశాల కమిటీసభ్యులువిద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నిరసనవ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఎంపీయుపిఎస్ నైనాల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు జి రాజన్న స్టడీ ఆన్ లీవ్ డిఇఓ మహబూబాబాద్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సెప్టెంబర్ 23, 2024 తేదీన డిప్యూటేషన్ పై వెళ్లారు.ఆ ఉపాధ్యాయుని స్థానంలో టీచర్ను సర్దుబాటు చేయాలని అప్పటి డీఈవో వి రాజేశ్వరరావు మండల విద్యాధికారిని ఆదేశించిన అప్పటినుండిసుమారు నాలుగునెలలు గడుస్తున్నాఇంతవరకు ఉపాధ్యాయుని సర్దుబాటు చేయకపోవడం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకంకలిగుతూఉందనిఅన్నారు.మాపాఠశాలలో ఏడు తరగతు లకు ఆరుగురు టీచర్లే అందుబాటులో ఉన్నారని,ఆరుగురు టీచర్లతో ఏడు తరగతుల నిర్వహణ విద్యార్థుల విద్యాభ్యాసానికి నష్టం చేసేచర్య అవుతుందనిగ్రామంలోని పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే అత్యధిక పిల్లల సంఖ్య ఉన్న యుపిఎస్ నైనాల కు వెంటనే ఒక ఉపాధ్యాయుని సర్దుబాటు చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి రామరాజు రాధిక మండల విద్యాశాఖ అధికారి నెల్లికుదురు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు చిర్ర రమ , వర్దోలు రేణుక, నంగునూరి మంజుల ,తోట సారమ్మ ,తోట పర్వతాలు ,వర్దోలు వెంకటలక్ష్మి ,పెరుమాండ్ల విజయ ,మయ్య సువర్ణ ,ఎండి గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రచురణల విక్రయం పంపిణీని చేయనున్న ఫ్లిప్‌కార్ట్




వరంగల్ టౌన్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి )తో ఒక ప్రతిష్టాత్మక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా ఎన్‌సిఇఆర్‌టి ప్రచురణల సరసమైన మరియు సౌకర్యవంతమైన లభ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది, ముఖ్యంగా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోని విద్యార్థులు మరియు అభ్యాసకులకు ఫ్లిప్‌కార్ట్ యొక్క విస్తృతమైన పరిధి పై ఆధారపడి వీటిని అందించడం చేయనున్నారు. ఈ భాగస్వామ్యం కింద, ఫ్లిప్‌కార్ట్ తన ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ ద్వారా ఎన్‌సిఇఆర్‌టి ప్రచురణల విక్రయం మరియు పంపిణీని సులభతరం చేస్తుంది, ఎన్‌సిఇఆర్‌టి చే నియమించబడిన అధీకృత అమ్మకందారుల ద్వారా ఎక్కువ లభ్యతను నిర్ధారిస్తుంది. విద్యకు అవకాశాలను ప్రజాస్వామ్యీకరించడం మరియు దేశవ్యాప్తంగా సమ్మిళిత అభ్యాస అవకాశాలను ప్రోత్సహించాలనే భారత ప్రభుత్వ మిషన్‌ను సంపూర్ణం చేయడం లక్ష్యంగా, అవగాహన ఒప్పందం (ఎంఓయు) ద్వారా భాగస్వామ్యం అధికారికం చేయబడింది. ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర విద్యా శాఖ మంత్రి, భారత ప్రభుత్వం, శ్రీ జయంత్ చౌదరి, విద్యా శాఖ సహాయ మంత్రి మరియు నైపుణ్యాభివృద్ధి , వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ మంత్రి (స్వతంత్ర బాధ్యత) మరియు రజనీష్ కుమార్, చీఫ్ కార్పొరేట్ వ్యవహారాల అధికారి, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సమక్షంలో సంతకం కార్యక్రమం జరిగింది. డిసెంబరు 16న ఢిల్లీలోని ఎన్‌సిఇఆర్‌టి కార్యాలయంలో విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఎన్‌సిఇఆర్‌టి అధికారులతో ఈ కార్యక్రమం జరిగింది, ఇది దేశవ్యాప్తంగా నాణ్యమైన విద్యా వనరులకు ఎక్కువ మందికి చేరువ చేయటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ భాగస్వామ్యం కింద, ఫ్లిప్‌కార్ట్ తన ప్లాట్‌ఫారమ్ ద్వారా చివరి-మైలు కనెక్టివిటీని ప్రారంభించడం తో పాటుగా భారతదేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఎన్‌సిఇఆర్‌టి ప్రచురణలను అందుబాటులో ఉంచడం ద్వారా విస్తృతంగా చేరేలా చేస్తుంది. అదనంగా, ప్రామాణికమైన, అధిక-నాణ్యత కంటెంట్ లభ్యతకు హామీ ఇవ్వడానికి ఫ్లిప్‌కార్ట్ మరియు ఎన్‌సిఇఆర్‌టి కలిసి పని చేస్తాయి.

ఎంఓయు సంతకాల కార్యక్రమంలో భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, “భారత విద్యావ్యవస్థను రూపొందించడంలో ఎన్‌సిఇఆర్‌టి కీలకపాత్ర పోషించింది మరియు ఫ్లిప్‌కార్ట్ తో దాని భాగస్వామ్యం అందరికీ అందుబాటులో మరియు అనుకూలమైన రీతిలో విద్యను అందించడానికి ఒక పరివర్తనాత్మక దశను సూచిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ యొక్క విస్తృతమైన సాంకేతిక మరియు లాజిస్టికల్ చేరిక పై తీర్చిదిద్దబడిన, ఈ భాగస్వామ్యం ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల లభ్యతను పెంచుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు సాధికారత కల్పిస్తుంది. జాతీయ విద్యా విధానం 2020కి కీలకమైన తోడ్పాటుదారునిగా విద్యలో ఆవిష్కరణలకు మేము తోడ్పాటు అందిస్తూనే వున్నాము. గూగుల్ తో కలిసి తీసుకువచ్చిన నిష్ఠా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ వంటి కార్యక్రమాలు, భారతదేశ వృద్ధి కథనానికి నాయకత్వం వహించే భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న , సామాజికంగా సున్నితమైన తరాన్ని సృష్టించడం కోసం సాంకేతికతతో నడిచే పరిష్కారాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాయి” అని అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులపై కాంగ్రెస్ నిర్బంధకాండ




### పెండింగ్ వేతనాల కోసం చలో
### అసెంబ్లీని అడ్డుకున్న పోలీసులు
### ప్రజా ఉద్యమాలపై కాంగ్రెస్ ఉక్కుపాదం తగదు
### అక్రమ అరెస్టులకు భయపడేది లేదు
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న

దేవరుప్పుల డిసెంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య):ప్రజా పోరాటాలు, ఉద్యమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తూనే ఉందని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ వర్గం ఏ పిలుపునిచ్చినా వెంటనే పోలీసులను రంగంలోకి దింపి నిర్బంధకాండకు పాల్పడుతున్నదని సిఐటియు జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న ఆరోపించారు. ప్రజాస్వామ్య పాలన అంటూ గొప్పులు చెప్తూ ఆచరణలో మాత్రం ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నదని సమస్యల పరిష్కారం కోసం కొంతకాలంగా ఆందోళన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం చలో అసెంబ్లీకి పిలుపునివ్వగా, పోలీసులు బుధవారం ఉదయాన్నే ఇంట్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులను పోలీస్ స్టేషన్ తరలించడం అప్రజాస్వామికం అని, ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, మల్టీపర్పస్ విధానం రద్దు వంటి డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి సన్నద్ధమవగా పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేశారని ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. గత ప్రభుత్వం దాటవేత ధోరణితో కాలం వెల్లబుచ్చింగని, ఈ ప్రభుత్వం మెనిపెస్టోలో పెట్టిన విధంగా ఇప్పటి వరకు కనీస వేతనం అమలు చేయలేదని, కార్మికుల పట్ల ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు నెలకు రూ. 1,500 వేతనాన్ని రూ. 9000 వేలకు పెంచడంతోపాటు ప్రతి నెలా పల్లె ప్రగతిలో భాగంగా ఇచ్చే నిధుల్లో తొలి దఫాగా వేతనాలు తీసుకోమని సూచించిందని, ఆ దిశగా కార్మికులు ప్రతి నెలా వేతనాలు పొందేవారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పల్లెలకు నిధులు లేవని, కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు. అనేక ఇబ్బందుల నడుమ వెట్టిచాకిరీ చేస్తున్న పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడంతోపాటు ఇతర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. సర్కారు సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపి అనంతరం తహసీల్దార్ మహిపాల్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మీనారాయణ సూపరింటెండెంట్ పుష్పలత లకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇప్పటి వరకు కనీస వేతనం అమలు చేయలేదని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయలేదని అర్హులైన వారికి గ్రామ సెక్రెటరీగా పదోన్నతులు కల్పించలేదని ఆరోగ్య భీమా ఊసే లేదని మండిపడ్డారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు నాయకులు ఎడవెల్లి వెంకటరెడ్డి ఉత్తెపు ఐలయ్య మాచర్ల బిక్షపతి మడికొండ నరసింహా వెంకట్ రెడ్డి ఉప్పలయ్య ఉప్పుల ఐలయ్య చింత రామచంద్రు రమణ లావణ్య జయమ్మ సంజీవ తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి... ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ




కేసముద్రం,డిసెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలో, మండల పరిధిలోని గ్రామాలలో పనిచేస్తున్న జిపి కార్మికులకు సరైన సమయంలో జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తినటానికి తిండి లేని పరిస్థితిలో ఉండి, పిల్లలను చదివిపించుకోవడానికి సైతం దిక్కులేని పరిస్థితిలో బిక్కుబిక్కుమని కాలం వెళ్లదీస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే పారిశుధ్ధ్య కార్మికుల సమస్యలపై అధికారులు స్పందించక పోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని కంటిపూడి అరుణ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షులు జాటోత్ మంగీలాల్,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు జలంధర్,దారావత్ దేవుల నాయక్ ,దారావత్ తౌర్య నాయక్ పాల్గొన్నారు.

# బిసి బహుజన సంఘం జిల్లా కార్యదర్శిగా రాజేందర్





వరంగల్ టౌన్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన కర్రు రాజేందర్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించే విధంగా వారిని చైతన్య పరుస్తూ ముందుకెళ్లాలని రాజేందర్ కు సూచించారు. హక్కుల సాధన కోసం బీసీలు ఉద్యమించాలని అన్నారు. కాగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన కర్రు రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఉపయోగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానుకోట అభివృద్ధికై అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే మురళీ నాయక్



**నిస్వార్థ ప్రజాసేవకుడు మురళీ నాయక్,**

**వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం**

**శంతన్ రామరాజు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్(సూర్య): మానుకోట అభివృద్దే ఎమ్మెల్యే మురళీ నాయక్ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బుధవారం నాడు 9వ. వార్డు బీసీ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులలతో ఆయన మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లుగా విధ్వంసపు పాలనలో నలిగిపోయిందన్నారు. అందుకు భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్రం వెలిగి పోతోందన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మానుకోట అభివృద్ధికై స్థానిక ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముడా ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మురళీ నాయక్ అసెంబ్లీ సాక్షిగా ఈప్రాంత అభివృద్ధికై అత్యధిక నిధులు కేటాయింపుకోసం మాట్లాడడం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కొత్త మండలాల పరిపాల, శాశ్వత భవనాల నిర్మాణం, మహబూబాబాద్ పట్టణంలో మౌళిక సదుపాయాల కల్పన తదితర సమస్యలపై అలుపెరుగని పోరు సాగిస్తున్న ఎమ్మెల్యే పనిలో శ్రీమంతుడని కొనియాడారు. వచ్చే నాలుగేండ్లలో మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలువనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సంక్షేమ పథకాలు, రైతు ఋణమాఫీలతో పాటు గడపగడపకూ ప్రభుత్వ సాయం అందే దిశగా అడుగులు వేస్తున్న బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే మురళీ నాయక్ అని కొనియాడారు. ఏదేమైనా వచ్చే నాలుగేండ్లలో మానుకోట బంగారు కోట గా మారనుందని ఆనందం వ్యక్తంచేశారు. ఈప్రాంత పురోగాభివృద్ధి కోసం అనుక్షణం పాటు పడుతున్న మురళీ నాయక్ కు ప్రజలంతా తోడుగా ఉండాలన్నారు. వచ్చే అన్ని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిదని అన్నారు. మనకోసం మన భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్ కు మనం ఇచ్చే బహుమానం ఇదొక్కటే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ప్రసాద్, కమటం మాధవి, రామరాజు మేనక, వంగాల రమేష్, కాంపాటి రేణుక, శ్రీలత, షేక్ మెహబూబి,లింగోజు వేణు గోపాల్, తిరోత్తమాల స్వామి, విజయలక్ష్మి, అజ్మీరా శాంత, పొన్నం మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితుడికి అప్పగించిన పోలీసులు




దేవరుప్పుల డిసెంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య):గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి నవంబర్ 20వ తేదీన దేవరుప్పులలో తన మొబైల్ పోయిందని స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్నారు. సి ఇ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి పోగొట్టుకున్న ఫోను తిరిగి బుధవారం అతనికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. పోయింది అనుకున్న తన మొబైల్ తిరిగి ఇచ్చినందుకు పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మొబైల్ ను పోగొట్టుకున్న బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. మొబైల్ ను అప్పగించిన వారిలో ఎస్ఐ వెంట పోలీస్ కానిస్టేబుల్ యాకూబ్ ఉన్నారు.